బీఈడీ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాల కోసం ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 18లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్‌ఎం) రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈనెల 21లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని పేర్కొన్నారు. రూ.300 అపరాధ రుసుముతో 25 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 14 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 39, వంకాయ 23, బెండకాయ 55, పచ్చిమిర్చి 60, బజ్జి మిర్చి 65, కాకరకాయ 45, బీరకాయ 75, క్యాబేజి 23, ఫ్రెంచ్ బీన్స్ 115, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 23, దొండ 28, చిక్కుడు 45, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 21, క్యాప్సికం 65, ఆలుగడ్డ 31, కీరా 23, దోసకాయ 25, సొరకాయ 13, పొట్లకాయ (1) 18, కందగడ్డ 45, ఉల్లిపొరక 95, ఉల్లిగడ్డ 39, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 40, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 40, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 5 నుంచి 6, పచ్చిపాప్పుడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 180, వెల్లుల్లి 240, చింతపండు 120, కరివేపాకు 80గా ఉన్నాయి.

ఆకట్టుకున్న ఫ్యాషన్ షో

ర్యాంప్‌పై క్యాట్‌వాక్ చేస్తున్న చిన్నారి

ర్యాంప్‌పై క్యాట్ వాక్ చేస్తూ అలరిస్తున్న కళాశాల విద్యార్థులు

మాదాపూర్, జూన్ 14: విద్యార్థులు, చిన్నారులు ర్యాంప్‌పై క్యాట్ వాక్ చేస్తూ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నారు. మాదాపూర్‌లోని హెచ్‌ఐసీసీలో శుక్రవారం ఏర్పాటు చేసిన ది జేడీ డిజైన్ అవార్డ్స్–2024 అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ది జేడీ డిజైన్ మేనేజింగ్ ట్రస్ట్ నీలేశ్ దలాల్ నిర్వాహకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ అవార్డుల కార్యక్రమం ద్వారా ఔత్సాహిక డిజైనర్ల ప్రతిభకు, నైపుణ్యాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కృత్రిమ మేధ అనేది ఫ్యాషన్ రంగంలో శక్తివంతమైన సాధనంగా మారిందన్నారు. నమూన ఉత్పత్తి, మెటీరియల్ ఎంపిక, వ్యూహాత్మక అంశాలపై దృష్టి పెట్టేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఫ్యాషన్ ఇంటీరియల్ సూక్ష్మ నైపుణ్యాలను, ప్రాజెక్ట్ వెనుక ఉన్న ప్రక్రియను అర్థం చేసుకోవడానికి తేలికగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా పలువురు విద్యార్థులు పలు రకాల విభిన్నమైన సంస్కృతి, సంప్రదాయాలతో ర్యాంప్‌పై క్యాట్ వాక్ చేస్తూ అలరించారు. ఇందులో భాగంగా విద్యార్థులు బెస్ట్ డిజైనర్‌లు, అత్యంత సృజనాత్మకమైన బెస్ట్ కమర్షియల్ కలెక్షన్, అప్సైకిల్డ్ ఫ్యాషన్ పేరుతో యువ ఫ్యాషన్ డిజైనర్‌లు తమ సృజనాత్మకతకు ఆలోచనలను మేళవించి అద్భుత ఆవిష్కరణలను చేశారు. పరిశ్రమ నిపుణులు, ఇన్ఫ్లుయెన్సర్స్, మీడియా ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాలానగర్‌లో ముంపు సమస్యను నివారించండి

కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, జూన్ 14 : వర్షాకాలాన్ని పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో, నాలా పరిసర ప్రాంతాల్లో ఇండ్లల్లోకి వరద ముంపు సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మూసాపేటలోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో జడ్సీ అభిలాషను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలానగర్ డివిజన్‌లో నాలా పరిసరాల్లో నివాస ప్రాంతాలు అధికంగా ఉన్న సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశాలున్నాయన్నారు. ముంపు సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరానని తెలిపారు. అదే విధంగా వరదనీరు ఇండ్లల్లోకి చేరకుండా ఉండటానికి రహదారులపై క్యాచ్‌పిట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పంచవటి అపార్ట్‌మెంట్, పల్లవి అపార్ట్‌మెంట్ వంతెన వరకు రెయిన్‌వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. కల్యాణ్‌నగర్, నవజీవన్ నగర్, వినాయక్‌నగర్, గీతానగర్ వరకు నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. ఆయా సమస్యలపై జడ్సీ సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు చేపడుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈటలకు సత్కారం

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ శ్రేణులు శుక్రవారం ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల వెలువడిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి ఈటల ఘనవిజయం సాధించిన నేపథ్యంలో అభినందనలు తెలియజేయడంతో పాటు ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్, మల్కాజిగిరి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు దేవర రమేశ్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ గిరిజన మోర్చా కన్వీనర్ అంగిడి మల్లేశ్, బాలరాజు, జగన్మోహన్‌రెడ్డి, విఠల్, సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

– దుండిగల్, జూన్14

యువకుడు ఆత్మహత్య

శేరిలింగంపల్లి, జూన్ 14: అప్పుల బాధ భరించలేక ఓ యువకుడు ఓయో గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం... మెదక్ జిల్లా, రేగోడ్ మండలం, టట్‌పల్లి గ్రామానికి చెందిన కంకరి నగేశ్(21) ఎయిర్‌పోర్టులో లాజిస్టిక్ విభాగంలో ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తూ శంషాబాద్ జెడ్‌ఎంఆర్ మెన్స్ హాస్టల్ స్నేహితులతో కలిసి నివాసం ఉంటున్నాడు. గురువారం ఖాజగూడ భాలజీ లగ్జరీ ఓయో హోటల్ కంకరి నగేశ్ గదిని అద్దెకు తీసుకున్నాడు. శుక్రవారం ఉదయం 11 గంటలకు గదిని చెక్అవుట్ చేయాల్సి ఉండగా.. నగేశ్ గది నుంచి బయటకు రాకపోవడంతో ఓయో హోటల్ రిసెప్షన్‌లో పనిచేస్తున్న గోవింద్ డోర్ కొట్టి పిలిచాడు. అయినా నగేశ్ వైపు నుంచి ఎంతకీ స్పందనలేకపోవడంతో అనుమానం వచ్చిన అతడు డూప్లికేట్ తాళం చెవితో డోర్ తెరిచాడు. గదిలో నగేశ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు. కాగా, మృతుడు నగేశ్ గత 3 నెలల నుంచి ఇంటికి జీతం పంపడం లేదని, ఐపీఎల్ బెట్టింగ్‌లు ఆడుతున్న అతనికి అప్పుల అధికమవ్వడంతో అప్పుల బాధ తట్టుకోలేక ఆత్యహత్యకు పాల్పడినట్లు ఉంటాడని ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు.

■ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే కేపీ

ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూన్14: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం పేట్‌బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం సంబంధిత శాఖ అధికారులతో చర్చించి, త్వరితగతిన పరిష్కార మార్గాలను చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

■ సామూహిక వేడుకలతో ఐక్యత

సామూహిక కార్యక్రమాలతో ప్రజల్లో ఐక్యత నెలకొంటుందని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తీ నవదుర్గ ఆలయ వార్షికోత్సవంలో శుక్రవారం ఆయన పాల్గొని పూజ లు చేశారు. కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– జగద్గిరిగుట్ట, జూన్14

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఇద్దరు నిర్వాహకులతో సహా 10 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్
- 11 సెల్‌ఫోన్లు, రూ.1,63,180 నగదు, 20 సెట్ల ప్లేయింగ్ కార్డులు, 205 గేమ్ కాయిన్స్ స్వాధీనం ■ బ్యాంకు ఖాతాలోని రూ.3,79,114 నగదు సీజ్

పోలీసులకు పట్టుబడిన పేకాటరాయుళ్లు

దుండిగల్, జూన్14: గుట్టు చప్పుడు కాకుండా ఆడుతున్న పేకాట స్థావరంపై బాచుపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. ఇద్దరు నిర్వాహకులతో పాటు పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.1లక్ష 63వేల180నగదు, 20 సెట్ల ప్లేయింగ్ కార్డులు, 205 గేమ్ కాయిన్స్‌తో పాటు 11సెల్‌ఫోనల్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. దీంతోపాటు పేకాటరాయుళ్లకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న నగదును సైతం సీజ్ చేశారు. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 31వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల ప్రసన్న, జగదీశ్ యాదవ్‌కు చెందిన ఇంటిని అద్దెకు తీసుకున్న బంకూరి అప్పన్న, కావూరి శైలజలు గత కొంతకాలంగా అందులో పేకాట శిబిరం(మూడు ముక్కలాట) నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. దాడుల్లో నిజాంపేట్, శ్రీనివాస హౌసింగ్ సొసైటీకి చెందిన బంకూరి అప్పన్న(40), బంజారాహిల్స్ చెందిన కావూరి శైలజ (53),బేగంపేట్, మక్తాకు చెందిన చిత్తారి గోపీచంద్(64), యూసఫ్‌గూడకు చెందిన సూరంపల్లి మోహన్ కృష్ణ (64),కొంపల్లికి చెందిన మజ్జి వర్మ (38), రహమత్‌నగర్ చెందిన శంభు తిరుపతి (47), యూసుఫ్‌గూడలోని మధురానగర్‌కు చెందిన జీహెచ్.సింహాచలం(51), మియాపూర్‌కు చెందిన సిరిపురపు వెంకట రమణ(59), కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీ ఫేస్2 కి చెందిన గంధం సూర్యనారాయణ మూర్తి(42), నిజాంపేట్‌బృంధావన్ కాలనీకి చెందిన ఏ.వేణు (57), బాచుపల్లిలోని హిల్‌కౌంటీకి చెందిన కొల్లి రమేశ్(70), నిజాంపేట్‌కు చెందిన కంచర్ల వెంకటేశ్వరరావు అలియాస్ బాలాజీ(57) పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి రూ.1లక్ష 63వేల180నగదు, 20 సెట్ల ప్లేయింగ్ కార్డులు, 205 గేమ్ కాయిన్స్‌తోపాటు 11సెల్‌ఫోనల్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అదేవిధంగా పేకాటరాయుళ్లకు చెందిన పలు బ్యాంక్ అకౌంట్స్‌లోని నగదు మొత్తం రూ.3,79,114లను సైతం సీజ్ చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఐదుగురు అదృశ్యం

శ్రీకాంత్

చంద్‌పాషా

జగద్గిరిగుట్ట, జూన్14: వేరువేరు ప్రాంతాల్లో ఐదుగురు అదృశ్యమయ్యారు. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాల మేరకు.. గాజులరామారం డివిజన్ లెనిన్‌నగర్‌లో శ్రీకాంత్(34)శ్రీలక్ష్మి దంపతులు నివాసముంటారు. వీరు ఆరేండ్ల కిందట ప్రేమ వివాహం చేసుకోగా.. కుమార్తె ఉన్నది. కొన్నాళ్లుగా శ్రీకాంత్ మద్యం తాగుతూ వేధిస్తున్నాడు. ఈనేపథ్యంలో బుధవారం దంపతుల మధ్య గొడవ జరగ్గా.. శ్రీకాంత్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఫోన్ ఆఫ్ చేసి ఉండడంతోపాటు అతని ఆచూకీ దొరకలేదు. దీంతో శ్రీక్ష్మి ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జగద్గిరిగుట్ట రెడ్‌బిల్డింగ్స్‌లో యువకుడు..

జగద్గిరిగుట్ట రెడ్‌బిల్డింగ్స్ ప్రాంతంలోని బంధువుల ఇంట్లో ఉంటూ చంద్‌పాషా(20) హౌస్ కీపింగ్ పనులు చేసుకుంటున్నాడు. కొంతకాలంగా మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఈనెల 11న ఎలాంటి సమాచారం లేకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతని కోసం గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో వికారాబాద్ జిల్లా తాండూర్‌లో ఉంటున్న అతని తల్లి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఫరీదాబేగం

వివాహిత ..

రుడామిస్త్రీ నగర్‌లో నివాసముండే మీర్జాఖయ్యూమ్ వ్యాపారం చేస్తాడు. ఇతని భార్య ఫరీదాబేగం(30)తో విభేదాలున్నాయి. ఈనేపథ్యంలో ఈనెల 2వ తేదీన ఇంట్లో చెప్పాకుండా వెళ్లిపోయి తిరిగిరాలేదు. ఆమె కోసం గాలించినా ఫోన్ స్విచ్‌ఆఫ్ రావడంతోపాటు ఆచూకీ దొరకలేదు. భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

సూరారంలో ట్రాన్స్‌జెండర్ ..



గౌతమ్(ఫైల్)

దుండిగల్, జూన్14:ట్రాన్స్‌జెండర్ అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని నంద్యాలకు చెందిన కోమలి ఆలియాస్ గౌతమ్(17) గతకొంత కాలంగా కాచిగూడలోని ఆశ్రిత మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ షెల్టర్‌లో నివాసముంటుంది. అయితే ఈ ఏడాది మే 14వ తేదీ నుంచి కోమలి కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్, సూరారం కాలనీలో నివాసముంటున్న జాస్మిన్ అనే మరో ట్రాన్స్‌జెండర్‌తో కలిసి ఇక్కడే ఉంటుంది. అయితే గురువారం సాయంత్రం కోమలి ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన జాస్మిన్ కోమలి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో వెతికింది. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో శుక్రవారం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భార్యతో గొడవ పడి వ్యక్తి..



హట్కే (ఫైల్)

దుండిగల్, జూన్14 : భార్యతో గొడవపడి ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన హెచ్.నిషా లఖన్, లఖన్ సంజయ్‌హట్కే దంపతులు గత కొంత కాలం కిందట నగరానికి వలస వచ్చారు. నగరశివారు, కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీలో నివాసం ఉంటున్నారు. లఖన్ సంజయ్ హట్కే ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా.. నిషాలఖన్ గృహిణి. మద్యం సేవించే అలవాటున్న లఖన్ సంజయ్ హట్కే ఈనెల 11వ తేదీన మంగళవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడ్డాడు. తన వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌తోపాటు ఇంట్లో ఉన్న టీవీని పగులగొట్టాడు. ఈనెల 12వ తేదీ బుధవారం ఉదయం ఇంట్లో ఉన్న ఏటీఎం కార్డును తీసుకుని బయటకు వెళ్లిపోయాడు. తిరిగి రాత్రి అయినా లఖన్ సంజయ్ హట్కే ఇంటికి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన అతని భార్య చుట్టు పక్కల వెతికింది. బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో విచారించినా ఫలితం దక్కలేదు. దీంతో ఆమె శుక్రవారం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంబులెన్స్‌లో పైలట్, డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తులు

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 14 : పశు సంచార వైద్య సేవలందించే 1962 అంబులెన్స్‌లో పైలట్, డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తరగతి పాసై, 23 నుంచి 35 సంవత్సరాల లోపు వయసున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జీరాక్స్ సెట్‌తో ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 90000 01674 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

వర్సిటీ పాలనలో ఇన్‌చార్జి వీసీ తలదూర్చడం సరికాదు

వర్సిటీ పరిపాలన భవనం ఎదుట ఆందోళన విద్యార్థి సంఘం నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 14: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా కొనసాగుతున్న బుర్రా వెంకటేశం వర్సిటీ పాలసీ వ్యవహారాల్లో ప్రమోషన్లను ఇచ్చి ప్రభుత్వ వ్యవస్థలను తప్పు పట్టించడం దుర్మార్గమని జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షుడు జివ్వాడి దిలీప్ అన్నారు. శుక్రవారం వర్సిటీ పరిపాలన భవనం ఎదుట జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి.. వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో నియమ నిబంధనలకు విరుద్ధంగా గత రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెనువెంటనే ఇన్‌చార్జి వీసీ బుర్రా వెంకటేశం ఆదేశాలు ఇవ్వడం వెనుక పలు అనుమానాలు ఉన్నాయన్నారు. లావాదేవీలు జరిగాయా? లోపాయికారి ఒప్పందాలు జరిగాయా? అని ప్రశ్నించారు. వర్సిటీ పాలసీ వ్యవహారాల్లో ఇన్‌చార్జి వీసీ తలదూర్చడం సరైనదే అయితే... వర్సిటీలో దాదాపుగా 300 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు న్యాయపరంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారని, జీతాల పెంపు విషయంలో వచ్చిన ఉత్తర్వులను నిలిపివేశారన్నారు. బీసీ వెల్ఫేర్ కమిషనర్‌గా ఉన్నా బుర్రా వెంకటేశం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసే మెస్ చార్జీలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, పవన్‌కుమార్, ప్రేమ్‌కుమార్, బ్రహ్మం, చందు, శివకృష్ణ, రంజిత్, ఆదిత్య, ఆశీష్, ఆశ్రుత్ తదితరులు ఉన్నారు.

ఒకరి రక్తదానం.. మరొకరికి ప్రాణం

వైద్యశాల ఎండీ కె.కమలాకర్

కూకట్‌పల్లి రామ్‌దేవ్‌రావు వైద్యశాలలో వరల్డ్ బ్లడ్ డోనర్ డేలో కేక్‌కట్ చేస్తున్న వైద్యశాల ఎండీ కమలాకర్, సీఈవో యోబు, డాక్టర్లు, సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 14: ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానమని.. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని వైద్యశాల ఎండీ కె.కమలాకర్ అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి రామ్‌దేవ్‌రావు వైద్యశాల, వీకేఆర్ బ్లడ్ సెంటర్ సంయుక్తంగా 'వరల్డ్ బ్లడ్ డోనర్ డే' సందర్భంగా వైద్యశాలలో రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యశాల ఎండీ కమలాకర్ మాట్లాడుతూ... సమాజంలోని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలన్నారు. కొన్ని వర్గాల్లో రక్తదానంపై అపోహాలు ఉన్నాయని, ఆరోగ్యవంతులు రక్తదానం చేయడం వల్ల ఎలాంటి హాని జరగదన్నారు. అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన వారికి రక్తదానం చేయాలని, సాటివారికి కష్టాల్లో అండగా ఉండాలన్నారు. అనంతరం ఎక్కవ సార్లు రక్తదానం చేసిన సంపత్ (300 సార్లు), గొగరాజు శ్రీనివాస్(249 సార్లు), మహేందర్‌రెడ్డి (99 సార్లు), సురేశ్ (83 సార్లు), హేమంత్ (40 సార్లు), జి.కిరణ్ (28 సార్లు), బి.శంకర్(15 సార్లు), ప్రభాకర్ రెడ్డి(25 సార్లు), క్రాంతికుమార్ (20 సార్లు), వంశీ(20 సార్లు)లను శాలువాలతో సన్మానించి.. వారి సేవలను అభినందించారు. అలాగే బాలానగర్‌లోని ఈఎల్ఐసీవో క్యాంపస్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా... 50 మందికి పైగా రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల సీఈవో ఎన్. యోబు, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి



వసంత(ఫైల్)

మియాపూర్, జూన్ 14:మియాపూర్ ఠాణా పరిధిలో ఓ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. మియాపూర్ పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిగడ్డ తండాలో బాణోత్ నరేశ్ శారద దంపతులు తమ కూతురు వసంత(13), కుమారుడితో కలిసి కొద్ది రోజులుగా ఉంటున్నారు. నరేశ్ జిప్టోలో పని చేస్తుండగా...ఆయన కూతురు వసంత స్థానికంగా ఓ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నది. ఈ నెల 7 వ తేదీన కూతురును చదువుకొమ్మని చెప్పి తల్లి తండ్రి రోజువారీ విధులకు వెళ్లారు. రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా కూతురు వసంత కనిపించకపోవడంతో పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. కుమార్తె అదృశ్యంపై మియాపూర్ ఠాణాలో నరేశ్ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గురువారం రాత్రి సమయంలో నడిగడ్డ పరిసరంలోని చెట్ల పొదల్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉంది. మృతదేహంపై ఉన్న వస్త్రాల ఆధారంగా వసంతగా గుర్తించి తల్లి దండ్రులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు. కాగా వసంత మృతదేహం కుళ్లిన స్థితిలో లభించడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇల్లు కబ్జా..ఆపై దాడి

జగద్గిరిగుట్ట, జూన్14 : ఇంటిని కబ్జా చేయడంతోపాటు కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల వివరాల మేరకు ఎల్లమ్మబండ జయశంకర్‌కాలనీలో ఎనిమిదేండ్ల కిందట ప్రభుత్వం ఆశారాణికి ఫ్లాటు కేటాయించారు. అందులోనే నివాసముంటున్న కుటుంబసభ్యులు ఇటీవల సెలవులు కావడంతో ముంబైకి వెళ్లారు. ఈనెల 11న వచ్చి చూడగా.. శశి అనే వ్యక్తి ఇంటిని తన ఆదీనంలో ఉంచుకున్నాడు. తమ ఇంటిలో మీరెందుకు ఉన్నారని ప్రశ్నించగా.. ఆశారాణి, కుటుంబసభ్యులపై దాడి చేశారు. తమదేనంటూ కబ్జా చేసినవారు ఖాళీ చేయడంలేదు. ఆక్రమించిన ఇంటిలోనే మద్యం తాగుతూ గొడవకు దిగుతున్నారు. దీంతో బాధితురాలు ఫిర్యాదుతో శుక్రవారం కేసు నమోదైంది.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

దుండిగల్,జూన్14: వ్యక్తి మద్యం మత్తులో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...జి.శిరీష, సాయిరాం దంపతులు.సాయిరాం(31) కార్పెంటర్‌గా పనిచేస్తూ,తన తల్లి, భార్యతో కలిసి సూరారం కాలనీ, మరాఠి బస్తీలో నివాసం ఉంటున్నాడు. మద్యానికి బానిసగా మారిన సాయిరాం నిత్యం మద్యం సేవించి, తల్లిని, భార్యను నానామాటలతో వేధించేవాడు. రోజు గొడవ పెట్టుకుని చనిపోతానని బెదిరించేవాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం మద్యం సేవించి ఇంటికి చేరుకున్న సాయిరాం తల్లిని, భార్యను అకారణంగా తిట్టడంతో భరించలేక ఇద్దరు ఇంటిలో నుంచి బయటికి వచ్చారు. ఇంట్లోనే ఉన్న సాయిరాం చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి ఇంటికి వచ్చిన అతని తల్లి, భార్యకు ఉరివేలాడుతూ కలిపించాడు. లబోదిబో మంటూ స్థానికుల సాయంతో కిందకు దించి చికిత్స కోసం స్థానిక మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సాయిరాం మృతి చెందినట్లు నిర్ధారించారు. భార్య శిరీష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రయథ్లాన్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం ఎన్నిక

గచ్చిబౌలి స్టేడియం వేదికగా తెలంగాణ ట్రయథ్లాన్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం కొలువు దీరింది. శుక్రవారం జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అసోసియేషన్ అధ్యక్షుడిగా మదన్‌మోహన్, సీనియర్ ఉపాధ్యక్షుడిగా సురేంద్ర జోసెఫ్, ఉపాధ్యక్షులుగా భాస్కర్, శ్రీశైలం, రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. భారత ట్రయథ్లాన్ ఫెడరేషన్ తరఫున మురళీధర్, సాట్స్ నుంచి ఆయూశ్, ఒలింపిక్ అసోసియేషన్ నుంచి సతీశ్‌యాదవ్, ఎలక్షన్ ఆఫీసర్ ఉమేశ్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

– హైదరాబాద్, ఆట ప్రతినిధి

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S. NO 231 OF 2024

Between:
Tidekar @ Tilekar Lakshmi, & others ...Plaintiffs
AND
1.The Thasildar Quthubullapur, Mandal
2. All concerned ...Defendants

To,
All concerned
Sirs/Madam
Kindly take notice that Tidekar @ Tilekar Lakshmi, W/o. Late Tilekar @ Tidekar Amruth has filed the declaration suit in the above mention court to declare herself and her son as Legal heirs of Tilekar @ Tidekar Amruth, S/o. T. Mareppa. who died on 16/02/2015 and the said matter is posted on 19/06/2024 for any objections, declaring them as legal heirs before the above referred Court. Hence, you are required to be present on 19/06/2024 at 10.30 am in the above referred matter, failing which the matter shall be decided exparte.

Sd/- PRAVEEN DUBEY, Advocate
Office: Shop No.6, Siri Towers Behind Indian Oil Petro Pump, IDPL Colony 'X' Road. Balanagar, Hyd-37, Cell: 9849297139